క్లుప్తంగా

ఎమ్మెల్సీ విజయం కోసం పూజలు


ఎల్లమ్మకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

సదుం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి విజయం సాధించాలని రెడ్డివారిపల్లె గ్రామస్తులు గ్రామంలోని చామంతుల ఎల్లమ్మ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతరెడ్డి, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి, నాయకులు వెంకటస్వామి, శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, శివ, ఆనందరెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి


దేవళంపేటలో మొల్ల జయంతి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని దేవళంపేటలో కవయిత్రి మొల్ల జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు గురుస్వామి, చంద్రబాబు, వేణుగోపాల్, రాజేంద్ర, అరుణ, భరత్ కుమార్, రామారావు తదితరులు ఆమె చిత్రపటం వద్ద పూజలు చేశారు.

శారదమ్మకు నివాళులు


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

పలమనేరు: పట్టణానికి చెందిన మాజీ డీసీసీ సుధాకర్ తల్లి శారదమ్మ(86) సోమవారం మృతిచెందారు. ఆమె మృతదేహానికి ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా ఈమె మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధుడు ఎంఎం రత్నం సతీమణి.

టీడీపీ నాయకుల ఓవరాక్షన్


పోలీసులతో టీడీపీ నేతల వాగ్వాదం

పలమనేరు: పట్టణంలోని బాలికోన్నత పాఠశాల బూత్ వద్ద టీడీపీ నాయకులు హంగామా చేశారు. కొందరు వ్యక్తులు పోలింగ్ కేంద్రంలో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. వారి వద్దకు చేరుకున్న పోలీసులు ఎన్నికలు పటిష్టంగా సాగుతుంటే లేనిపోని రాద్ధాంతం చేయొద్దని హెచ్చరించి అక్కడి నుంచి పంపేశారు. పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

లీజుకు ఆర్టీసీ బస్టాండ్ స్థలం

బంగారుపాళెం: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఖాళీ స్థలం లీజుకు ఇవ్వనున్నట్లు పలమనేరు డిపో మేనేజర్ రామకృష్ణ తెలిపారు. పోలీస్‌స్టేషన్ పక్కన 0.42 సెంట్ల ఆర్టీసీ బస్టాండ్ స్థలం ఉందన్నారు. ఈ నెల 16వ తేదీ 15 ఏళ్ల లీజు ఇవ్వడానికి వ్యాపారులతో ప్రీ-బిడ్డింగ్ సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కల్యాణ మండపం, సూపర్‌బజార్, హోటల్స్ తదితర వాటికి టెండరు విధానంలో లీజు పొందవచ్చని తెలిపారు. వివరాలకు 9959225678, 7382874544ను సంప్రదించాలని కోరారు.

పోలింగ్ ప్రశాంతం

- సజావుగా పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు
- నియోజకవర్గంలో పట్టభద్రులు 81 శాతం
- ఉపాధ్యాయులు 87 శాతం పోలింగ్
- పలమనేరులో ఎన్నికల సరళిని పరిశీలించిన ఎస్పీ


పలమనేరులో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

పలమనేరు: నియోజకవర్గంలో సోమవారం జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఐదు మండల కేంద్రాల్లో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు సంబంధించి 81 శాతం, టీచర్లకు 86 శాతం పోలింగ్ నమోదైంది. తొలి రెండు గంటలు పోలింగ్ మందగించినా ఆ తర్వాత భారీగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పలమనేరు బాలికోన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లను ఎస్పీ రిషాంత్‌రెడ్డి పరిశీలించారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సరళిని పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక బ్యాలెట్ బాక్సులను పట్టణ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.

సమస్యాత్మక బూత్‌లో వీడియోగ్రఫీ

నియోజకవర్గంలోని వీకోట, పలమనేరు సమస్యాత్మక కేంద్రాలుగా అధికారులు గుర్తించారు. ఇక్కడ బూత్ పరిసరాల్లోనూ వీడియోగ్రఫీని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు భద్రను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, పెన్నులను సైతం అనుమతించలేదు.

నియోజకవర్గంలో పోలింగ్ శాతం ఇలా

మొత్తం పట్టభద్రులు	- 8041
పోలైన ఓట్లు	- 6560
ఓట్ల శాతం	- 81.58
మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు	- 715
పోలైన ఓట్లు	- 617
ఓట్ల శాతం	- 87


బైరెడ్డిపల్లె: వైఎస్సార్‌సీపీ నేతలతో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ

మండలం	పట్టభద్రులు	పోలైన ఓట్లు	ఉపాధ్యాయులు	పోలైన ఓట్లు
పెద్దపంజాణి	925	769	27	26
బైరెడ్డిపల్లె	1043	828	55	49
గంగవరం	1209	1047	114	105
వి.కోట	1712	1251	134	125


పెద్దపంజాణి: ఓటు వేసేందుకు క్యూలో ఉన్న పట్టభద్రులు


గంగవరంలో..


వి.కోటలో..

కుప్పం నియోజకవర్గంలో 84.76 శాతం




కుప్పం: ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ భరత్, ఓటింగ్‌లో పాల్గొన్న నిండు గర్భిణి, శాంతిపురం: పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు

- ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ భరత్
- ఉత్సాహంగా ఓటు వేసిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు



కుప్పం: ఓటు అనంతరం సిరా గుర్తు చూపుతున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్ దంపతులు
శాంతిపురంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి

కుప్పం: నియోజకవర్గం నాలుగు మండలాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సోమవారం పట్టభద్రులు 84.76 శాతం, ఉపాధ్యాయులు 87.31 శాతం ఓట్లు వినియోగించుకున్నారు. పట్టు భద్రులు 7,054 మందికి గాను 5,979 మంది తమ ఓటు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు 457 మంది ఓటర్లకు గాను 399 మంది ఓట్లు వేశారు.

ఎన్నికల సరళి పరిశీలన

ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ పట్టణంలో ప్రశాంతంగా సాగింది. యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సరళిని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, కుప్పం ఎన్నికల పరిశీలకులు రెడ్డెప్ప పరిశీలించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ఉదయం 11 గంటలకు కుప్పం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. 11.30 గంటలకు మున్సిపల్ చైర్మన్ సుధీర్, శ్రీ ప్రియ దంపతులు బాలుర ఉన్నత పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

శాంతిపురంలో 83.37 శాతం

శాంతిపురం: మండలంలో 1,353 మంది పట్టభద్రులకుగాను 1,128 మంది ఓటువేయగా 83.37 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి చెందిన 67 ఓట్లలో 51 మంది ఓటువేయగా 76.11 శాతం నమోదైంది. తహసీల్దార్ లోకేశ్వరరావు, ఎంపీడీఓ హేమమాలిని ఏర్పాట్లు పర్యవేక్షించారు. రాళ్లబూదగూరు ఎస్‌ఐ మునిస్వామి బందోబస్తు ఏర్పాటు చేశారు.

గుడుపల్లెలో 84 శాతం పోలింగ్

గుడుపల్లి: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగాయని తహసీల్దార్ గుర్రప్ప తెలిపారు. పట్టభద్రులు 1,057 ఓట్లకు గాను 690 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 84 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయులు 72 ఓటర్లకు గాను 56 మంది ఓటు వేశారు. 77 శాతం పోలింగ్ నమోదైంది.

రామకుప్పంలో..

రామకుప్పం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలకేంద్రం రామకుప్పంలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 1,420 పట్టభద్రులు ఓటర్లు ఉండగా 1,199 మంది ఓటు వేశారు. 42 ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 41 మంది ఓట్లు వేశారు. ఎన్నికల ఆర్‌ఓ చంద్రశేఖర్ నాయుడు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

ఓటరుపై కేసు నమోదు

పట్టభద్రుల ఎన్నికల ఓటింగ్‌లో పాల్గొని వేసిన ఓటును సోషల్ మీడియాలో పోస్టు చేశాడంటూ పోలింగ్ బూత్ పోలింగ్ అధికారి జె.కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ ఓటరుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కృష్ణయ్య తెలిపారు.

మొల్ల జయంతి వేడుకలు


మొల్ల విగ్రహానికి పూలమాల వేస్తున్న నాగేంద్ర

పలమనేరు: పలమనేరు సమీపంలోని టెర్రకోట కాలనీలో మొల్ల జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా కుమ్మర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుగ్గలి నాగేంద్ర మొల్ల విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొల్ల 16వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయులు కాలంలో తెలుగు కవయిత్రిగా మంచి పేరుగాంచిందన్నారు. ఆమె గొప్పతనాన్ని స్మరించడం కుమ్మరులుగా గర్వకారణంగా ఉందన్నారు. ఇక్కడి టెర్రకోట కళాకారులు తమ కళ ద్వారా కులానికి వన్నె తేవడంతో పాటు హస్తకళలను బతికిస్తున్నారని తెలిపారు. కుమ్మరుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని మరువలేమన్నారు. ముఖ్యంగా డీఆర్‌డీఏ ద్వారా ఇక్కడి హస్తకళాకారులకు మంచి శిక్షణ ఇచ్చి కొత్త పంథాలో కళాకృతులను తయారుచేసి వాటికి మార్కెట్‌ను కల్పించేలా చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. టెర్రకోట సంఘం నేతలు రామక్రిష్ణ, మోహన్ పాల్గొన్నారు.

పుంగనూరులో ఉత్సాహంగా..




పుంగనూరులో పట్టభద్రుల పోలింగ్ కేంద్రం వద్ద క్యూకట్టిన ఓటర్లు, సదుంలో ఓటు వేసిన అనంతరం సిరా గుర్తు చూపుతున్న వృద్ధురాలు రమాదేవి (86), ఓటు హక్కు వినియోగించుకున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులు

పుంగనూరు: పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. పుంగనూరులో పట్టభద్రులు 2,839 మందికి గాను 2,389 (84.14 శాతం) మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు 297 మందికి గాను 285 మంది ఓటు వేశారు. ఎన్నికల అధికారులు నరసింహప్రసాద్‌రెడ్డి, సీతారామన్, ఎంపీడీఓ రాజేశ్వరి ఎన్నికలను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ బాలయ్య, ఎస్‌ఐలు మోహన్‌కుమార్, కుల్లాయప్ప బందోబస్తు నిర్వహించారు.

సోమలలో 86.67 శాతం

సోమల: మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 86.67 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 1163 ఓటర్లకు గాను 1008 మంది ఓటు వేశారు. ఉపాధ్యాయ ఓటర్లు 61 గాను 57 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పీఓలు ప్రసాద్, అనుషా తెలిపారు. డీఎస్పీ కృష్ణమోహన్, సీఐ మదుసూధన్ రెడ్డి బందోబస్తును పర్యవేక్షించారు.

పులిచెర్ల మండలంలో 71.79 శాతం

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండలంలో పట్టభద్రులు 71.79 శాతం, ఉపాధ్యాయులు 97.8 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎంపీడీఓ సుగుణమ్మ తెలిపారు. పట్టభద్రుల స్థానానికి 1331 ఓట్లు, ఉపాధ్యాయులకు సంబంధించి 46 ఓట్లు పోలైనట్లు వెల్లడించారు.

రొంపిచెర్లలో 77.4 శాతం పోలింగ్

రొంపిచెర్ల: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 77.4 శాతం పోలింగ్ జరిగినట్లు పీఓ ప్రసాద్‌నాయుడు తెలిపారు. 1028 ఓట్లకుగాను 796 ఓట్లు పోలైనట్లు చెప్పారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 35 ఓట్లుకు గాను 35 ఓట్లు పోలైనట్లు పీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలింగ్ సరళిని తహసీల్దార్ అమరనాథ్, ఎంపీడీఓ రాజేంద్ర పరిశీలించారు.

సదుంలో 84 శాతం

సదుం: మండలంలో 84 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పట్టభద్రుల్లో 1293 ఓట్లకు గాను 1087 ఓట్లు నమోదు అయ్యాయి. టీచర్లలో 57 ఓట్లకు 55 పోల్ అయ్యాయి. పోలింగ్ ప్రారంభం కాగానే మొదటి ఓటును మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వినియోగించుకున్నారు. డీఎస్పీ కృష్ణమోహన్ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.


సూచనలిస్తున్న డీఎస్పీ కృష్ణమోహన్

చౌడేపల్లెలో 81.21శాతం

చౌడేపల్లె: మండలంలో మొత్తం 1336 ఓటర్లు ఉండగా 1085 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81.21 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎంపీడీఓ సుధాకర్ తెలిపారు. అలాగే టీచర్లు 55 మందీ ఓటు వేయడంతో 100 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ కృష్ణమోహన్, సీఐ మధుసూదనరెడ్డి పర్యవేక్షించారు.

వైభవంగా పుష్పయాగం


స్వామివారికి పుష్పయాగం చేస్తున్న అర్చకులు

బైరెడ్డిపల్లె: మండలంలోని శ్రీనల్లగుండ్రాయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పుష్పయాగం వేడుకగా నిర్వహించారు. అలిమేలు మంగమ్మ, పద్మావతి సమేత శ్రీ నల్లగుండ్రాయస్వామి ఉత్సవమూర్తులను వేదికపై కొలువుదీర్చారు. వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.











